




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 4-3-2026 పేజీ :12








# రంగు పడింది..

లోకేశ్వరం మార్చి 3( ప్రజా జ్యోతి) యువకులు కేరింతల మధ్య హోలీ పండుగ అత్యంత వైభవంగా జరుపుకున్నారు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా పెద్దలనాటి సాంప్రదాయాన్ని మర్చిపోకుండా 100 కేజీల గుండునుమండలం లోని అబ్దుల్లాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ గుండు లేపడు కార్యక్రమంలో మేకల భూపతి సుంకరి ఆశన్న అలా ఒక గా గుండు లేపడంతో వారికి సర్పంచ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో వారికి కుడుకల పేర్లు బహుమతిగా మెడలో వేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు











# వైభవంగా అన్నపురెడ్డిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 2,ప్రజా జ్యోతి:**

అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరుగు తున్న బ్రహ్మోత్సవాలు భక్తి వైభవాలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి పసుపు కొట్నాలు, తలంబ్రాలు కలపే కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తలంబ్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని గ్రామ వీధుల మీదుగా అట్టహాసంగా ఊరేగింపుగా తీసుకువచ్చి కళ్యాణ మండపానికి చేర్చారు. భక్తుల హర్షధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. రాత్రి 9 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించి, అనంతరం శాస్త్రోక్త విధానంలో స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం ప్రారంభమైంది. వేద మంత్రోచ్చారణల నడుమ వరుడువధువు ఆలంకారాలు, కంకణధారణ, జీలకర్రబెల్లం, తలంబ్రాల కార్యక్రమం భక్తి భావంతో సాగింది. మంగళసూత్రధారణ, అక్షింతలు, హారతులతో కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. కళ్యాణాన్ని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు విచ్చేసి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం మొత్తం శాస్త్రసమ్మతంగా నిర్వహించబడింది. ఉత్సవ ప్రాంగణంలో బొమ్మల కొట్లు, తినుబండారాల స్టాళ్లు ఏర్పాటు చేయగా, జెయింట్ వీల్ వంటి వినోద సౌకర్యాలు పిల్లలను ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.

# హత్యాయత్నం కేసు లో ఇద్దరు నిందితులు (తండ్రి కొడుకు లు) అరెస్ట్



- పట్టణంలో శనివారం కత్తితో దాడి చేసిన నిందితుడు
- దాడికి వినియోగించిన కత్తి రెండు సెల్ ఫోన్లు, స్వాధీనం
- రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆర్థిక లావాదేవీల మనస్పర్ధల కారణంగా హత్యా ప్రయత్నం
- బాధితుని ఫిర్యాదుతో ఆదిలా బాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
- టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరా జు

# నామినేటెడ్ పోస్ట్ రేసులో ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

**రాజ్యసభ ఖాళీల భర్తీపై కాంగ్రెస్‌లో ఉత్కంఠ ఆశావాహుల్లో పోటీ తీవ్రం**

**మంచిర్యాల , 3, మార్చి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ సీట్ల భర్తీపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ సీట్లను భర్తీ చేసేందుకు అన్ని రాజకీయ, సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో అనేక మంది సీనియర్ నాయకులు రాజ్యసభ ఆశావాహులుగా తెరపైకి వస్తుండగా, ఎవరికీ అవకాశం దక్కుతుందన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక శాతం స్థానాలు కైవసం చేసుకుని తన రాజకీయ బలాన్ని చాటింది. ఈ విజయాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రాఫ్ మరింత పెరిగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో రాజ్యసభ సీట్ల భర్తీ విషయంలో ముఖ్యమంత్రి ఆలోచనలు ఎలా ఉంటాయన్న అంశంపై ఆశావాహుల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడంతో కనీసం ఒకటి లేదా రెండు రాజ్యసభ సీట్లు బీసీ వర్గానికి దక్కుతాయన్న ఆశతో ఆ వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఒకటి లేదా రెండు సీట్లు రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించే అవకాశాలున్నాయన్న చర్చ కూడా పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ విషయమై పీసీసీ అధ్యక్షుడు ఇటీవల స్పందిస్తూ, అన్ని సామాజిక వర్గాల సమీకరణాలను పరిగణలోకి తీసుకుంటామని, బీసీలకు కూడా న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు. తుది నిర్ణయం మాత్రం కాంగ్రెస్ అధిష్టానం పరిశీలన అనంతరమే ఉంటుందని తెలిపారు.కాగా నామినేటెడ్ రేసులోఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ లలో విద్యాసంస్థలు అధినేత ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరు..... ఇదిలా ఉండగా, నామినేటెడ్ పదవుల రేసులో ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి పేరు రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు మక్కన్ కుమార్ గౌడ్‌ల ఆశీస్సులతో నరేందర్ రెడ్డి పావులు కదుపుతున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.దగత ఏడాది జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొద్దిపాటి తేడాతో ఓటమి ఎదురైన సందర్భంగా, నరేందర్ రెడ్డికి సందర్భానుసారంగా మంచి పదవి ఇస్తామని రాష్ట్ర, కేంద్ర స్థాయి కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన రాజ్యసభ సీటును ఆశిస్తున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రముఖ విద్యాసంస్థల అధినేతగా, సేవా కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా నరేందర్ రెడ్డికి మంచి గుర్తింపు ఉంది. పార్టీ పట్ల నిబద్ధత, ప్రజాసేవలో అనుభవం, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి చేసిన కృషిని అధిష్టానం పరిగణలోకి తీసుకుని తనకు నామినేటెడ్ పోస్టు ఖాయం అన్న విశ్వాసంతో ఆయన ఉన్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**పార్టీ శ్రేణుల్లో బలమైన ఆదరణ.....**

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ శ్రేణుల్లో నరేందర్ రెడ్డికి మంచి ఆదరణ ఉంది. ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిగా ఆయనకు ఉన్న పేరే నామినేటెడ్ పదవికి ప్రధాన అర్హతగా మారుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తూ, ఉద్యమాల్లో ముందుండి పోరాడిన నేపథ్యం ఆయనకు కలిసొస్తోందని అభిప్రాయపడుతున్నారు.

# అనురాగ్ కుటుంబాన్ని ఆదుకోవాలి దోషులను కఠినంగా శిక్షించాలి

**లి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి**

**మంచిర్యాల, 3 మార్చి (ప్రజా జ్యోతి):** కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్‌లో ఐలాపురం అనురాగ్ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయ విదారకమని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రాత్రి ఇందారం వద్ద విధి నిర్వహణలో భాగంగా చెక్‌పోస్ట్ డ్యూటీ చేస్తుండగా గుర్తుతెలియని కారు వేగంగా దూసుకెళ్లి ఢీకొనడంతో అనురాగ్ ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై ఇలాంటి సంఘటనలు జరగడం చాలా విచారకరమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. అప్పట్లో ప్రభుత్వం ఎక్సైజ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసినట్లే, అనురాగ్ కుటుంబానికి కూడా ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీకి కూడా ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా వచ్చేలా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, కేజియా రాణి, నరేందర్, అంజయ్య, శ్రీధర్ రాజు, శివ ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, పద్మలత, సురేందర్, రవి కిరణ్, రోశయ్య, కార్తీక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, జిల్లా కార్యవర్గ సభ్యులు సదానందం, కుమార్, పద్మజ, ప్రణవానంద్, సరిత, వెంకటస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






## అడవులు, వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత. ఎఫ్ఆర్వో లక్ష్మీ నారాయణ

**జన్నారం,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి):** అడవులు,వన్య ప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అని జన్నారం ఎఫ్ఆర్వో లక్ష్మి నారాయణ అన్నారు.ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ సందర్భంగా అటవీశాఖ కార్యాలయం నుండి ప్రధాన రహదారి వెంట ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను,వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు

## కోతులను తరమడానికి ఎలుగుబంటి వేషధారణ



**జన్నారం,మార్చ్3(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాందీ నగర్ కాలనీ వాసులు కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన వార్డ్ మెంబర్ ముడుగు ప్రవీణ్ అదే కాదు నీకు చెందిన ఒకరితో ఎలుగుబంటి వేషం వేయించి కాలనీలో దింపడంతో కోతులు భయంతో అక్కడినుండి పరిగెత్తాయి. కోతుల బెడద నుంచి ఊరట కలిగించిన వార్డ్ మెంబర్ ముడుగు ప్రవీణ్ ను గాంధీనగర్ కాలనీవాసులు అభినందించారు.

## నేడు ఉదయం 8 గంటల నుంచి గూడెం గుట్ట స్వామివారి దర్శనం

**దండేపల్లి, మార్చి 3(ప్రజాజ్యోతి) :** చంద్రగ్రహణం దృష్ట్యా మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ద్వారాలను మంగళవారం ఉదయం 6:30 గంటలకు అధికారులు మూసివేశారు. గ్రహణ కాలం ముగిసిన అనంతరం నేడు బుధవారం (మార్చి 4) ఉదయం 5 గంటలకు ఆలయ తలుపులు తీసి సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి ప్రాతఃకాల పూజలు, ప్రత్యేక అభిషేకాలను పూర్తి చేసి నేడు ఉదయం 8 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. భక్తులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.



# కాంగ్రెస్‌లో పలువురు సర్పంచ్, ఉప సర్పంచ్‌ల చేరిక

- కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో జిల్లా ఇంచార్జి మంత్రి జూ పల్లి సమక్షంలో చేరిన వివిధ గ్రామాల సర్పంచ్ లు
- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథ కాలు నచ్చి చేరినట్టు సర్పంచ్ ల వెల్లడి
- ప్రభుత్వ సహకారంతో గ్రామా ల అభివృద్ధి కోసం పని చేస్తా మని స్పష్టం



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కొనసా గుతున్న ప్రజాపాలన చూసి గ్రామాలు కాంగ్రెస్ బాట పడు తున్నాయని ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో పార్టీలో చేరేందుకు హైద రాబాద్ తరలివచ్చిన జిల్లా లోని వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఆయన కండువాలు కప్పి పార్టీలోకి స్వాగ తించారు. అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వం లో ఆదిలాబాద్ నియోజక వ ర్గంలో నిత్యం చేరికలు జరుగు తుండటం అభినందనీయమ న్నారు. గ్రామ పాలనలో ము ఖ్యమైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై చేరడం హర్షనీయ మన్నారు. గ్రామాల అభివృద్ధి కి వారంతా పాటు పడాలన్నా రు. ప్రభుత్వ సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీలో చేరిన జైనథ్ మం డలం నిరాల గ్రామ సర్పంచ్ చౌదరి ప్రభాకర్, ఉప సర్పంచ్ ఫిరోజ్, మావల మండలం బట్టిసావర్గం గ్రామ సర్పంచ్ మెట్పెల్లి శ్రీనివాస్ రెడ్డి, భోరజ్ మండలం తరోడా ( బి) గ్రామ సర్పంచ్ బోయర్ అరవింద్, ఆదిలాబాద్ రూరల్ మండ లం దిమ్మ గ్రామ సర్పంచ్ కొం డ లక్ష్మణ్ లకు మంత్రి జూప ల్లి ,ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివా స రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి పార్టీ లో చేరినట్లు సర్పంచ్ లు ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తెలి పారు. ప్రభుత్వ సహకారంతో తమ గ్రామాలను అభివృద్ధి చే సుకుంటామన్నారు. ఇంచార్జి మంత్రి సమక్షంలో చేరడం ఆ నందంగా ఉందని ఇందుకు స హకరించిన కంది శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతు న్నా మన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ సంతో ష్ రావ్, గణపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్, కయ్యుమ్, ఏవన్ , తదితరు లు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో ఘనంగా హోలీ సంబరాలు





**ఖానాపూర్ మార్చి 3 (ప్రజా జ్యోతి ):** ప్రతి ఏట జరిగే హోలీ పండుగలో భాగంగా ఈ ఏడు సైతం నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో ఘనంగా హోలీ రంగుల పండుగను మంగళవారం ఉదయాన్నే పరస్పర రంగులు పోసుకోవడం ప్రారంభించారు చంద్రగ్రహణం రావడం వల్ల కొంత మేరకు స్తబ్దత కలిగిన పట్టణవాసులు ఉదయాన్నే ట్రాక్టర్లు రంగుల ట్యాంకర్లను వేసుకొని ఊరేగింపుగా డప్పు చప్పులతో హోలీ ఆడారు ఈ సందర్భంగా స్త్రీ పురుష భేదం లేకుండా చిన్న పెద్ద భావం లేకుండా సంతోషంగా హోలీ సంబరాలను జరుపుకున్నారు ఖానాపూర్ తిమ్మాపూర్ విడిసి ఆధ్వర్యంలో అధ్యక్షులు బిసి రాజన్న సతీష్ రావు దేశ్పాండేలతో పాటు హిందూ ఉత్సవ సమితి కమిటీ అల్లాడి వెంకటేశ్వర్లు మంత్రరాజ్యం సురేష్ బీసీ రమేష్ తో పాటు కొండాడి గంగారావు పెనుగందుల నారాయణ కిషన్ రెడ్డి నడివట్లా రమేష్ తదితరులు పాల్గొనగా పట్టణంలోని శ్రీరామ్నగర్ సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ గాంధీ నగర్ సుభాష్ నగర్ విద్యానగర్ పద్మావతి నగర్ ఇంద్ర నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీల తోపాటు మండలంలోని గ్రామ గ్రామాన రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు






## కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నేడు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పై సమావేశం

**మంచిర్యాల, 3,మార్చి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలో నేడు (మార్చి 4) ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పై సమావేశంను నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మేయర్ ధన్వంత్ మధుకర్, డిప్యూటీ మేయర్ శ్రీమతి రమ్య సత్య ల ఆధ్వర్యంలో జరుగనుంది. నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచేందుకు చేపడుతున్న చర్యలు, శానిటేషన్ నిర్వహణ విధానాలు, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ఈ సమావేశంలో వివరించనున్నారు. ఈ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ సమావేశానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరు కావాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# దండేపల్లి మండలంలో మిన్నంటిన హోలీ సంబరాలు



**దండేపల్లి, మార్చి 3 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో హోలీ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. హోలీ వేళ పల్లెలన్నీ రంగులమయమయ్యాయి. ఉదయం నుంచే యువకులు, చిన్నారులు రంగులు, గులాల్‌తో వీధుల్లో సందడి చేశారు. పండుగ వేడుకల్లో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. డప్పు చప్పుళ్లు, పాటల మధ్య యువత నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

## భక్తులు ఆర్టీసీ పూరి జగన్నాథ్ పుణ్యక్షేత్ర యాత్ర బస్సును వినియోగించుకోవాలి

**ఖానాపూర్ మార్చ్ 3( ప్రజా జ్యోతి) :** జిల్లాలోని ప్రయాణికులు ఆయా పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్ర బస్సును సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ పండరి ఒక ప్రకటనలో తెలిపారు 6రోజులపాటు పూరి యాత్ర బస్సును మార్చు 8న సూపర్ లగ్జరీ పుణ్యక్షేత్రాలు యాత్ర చేపట్టినట్లు తెలిపారు ఆసక్తిగల భక్తులు 6వెల 400 రూపాయలు చెల్లించి యాత్రలు అన్నవరం సింహాచలం అరసవల్లి కోణార్క్ పూరి, విశాఖ ద్వారక తిరుమల దేవాలయాల్లో దర్శనాలు చేసుకోవచ్చని వివరించారు పూర్తి వివరాల కోసం జిల్లాలోని బస్టాండ్ కేంద్రాలలో లేదా సెల్ ఫోన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని అన్నారు ఇందుకోసం సెల్ నెంబర్ 73828 42582 వినియోగించుకుని బుక్ చేసుకోవాలని డిఎం పండరీ ప్రయాణికులను కోరారు

# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా హోలీ





- రంగులు వేసుకుని ఆనందో త్సాహాలు మధ్య నృత్యాలు చేసిన యువత
- హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఎస్పీలు
- వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో హోలీ సంబరాలు అంబరాన్నంటా యి. చిన్న, పెద్ద, ఆడ,మగ త దితర తారతమ్య బేదాలు లే కుండా వైభవంగా ఆనందోత్సా హాల మధ్య ఘనంగా జరుపు కున్నారు. ముఖ్యంగాయువతీ యువకులు కేరింతలు వేస్తూ రంగులు పోసుకుంటూ నృ త్యాలు చేస్తూ ఆనందోత్సాహా ల మధ్య గడిపారు. చిన్న పిల్ల లు తెల్లవారుజాము నుంచే ఒకరిపై ఒకరు రంగులు పోసు కుంటూ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ హోలీ సంబరాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కూ డా పాలుపంచుకున్నారు. అ దిలాబాదులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహా జన్ వారి వారి సిబ్బందితో క లిసి హోలీ సంబరాలు జరు పు కోగా ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ లు కూడా ఈ హోలీ సంబరాల్లో పాల్గొని నాయకులు, కార్యకర్త లు మధ్య ఉత్సాహాన్ని నిం పారు. రంగులు పూసుకుని ఆనందోత్సాహాల మధ్య సం బరాలు జరుపుకున్నారు.

**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హోలీ సంబరాలు**

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హోలీ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో మాజీమంత్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న పాల్గొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్త లతో కలిసి నృత్యం చేస్తూ ఉ త్సాహాన్ని నింపారు. జిల్లా పా ర్టీ కార్యాలయానికి వచ్చిన కా ర్యకర్తలను మాజీ మంత్రి జో గు రామన్న ఆలింగనం చేసు కుంటూ రంగులు పూసి పండ గ శుభాకాంక్షలు తెలియ జేశా రు. ప్రతి ఒక్కరు ఆనందోత్సా హాల మధ్య పండగను జరు పుకుంటూ ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు చోటు ఇ వ్వకుండా పండగల ప్రశాంతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నా యకులు మెట్టు ప్రహ్లాద్, సంతోష్, ధమ్మపాల్, కొండ గణే ష్, పందిరి భూమన్న, అశోక్ స్వామి, పాల్గొన్నా రు.

**హోలీ సంబరాలలో ఆదిలా బాద్ జిల్లా పోలీసు యంత్రాం గం**

దేశవ్యాప్తంగా హోలీ పండుగ సందర్భంగా మంగళవారం జి ల్లా ఎస్పీ క్యాంపు కార్యాల యం లో జిల్లా పోలీసుల సమ క్షంలో అంగరంగ వైభవంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, పిఓ ఐటిడిఏ యువ రాజ్ మర్మట్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి మౌనిక ఐపిఎస్, ఆ దిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డి ఎస్పి పోతారం శ్రీనివాస్, పోలీస్ అ ధికారులు ఒకరి మీద ఒకరు రంగులు చల్లుతూ హోలీ పం డుగను జరుపుకున్నారు. ఒక రినొకరు మిఠాయిలు తినిపిం చుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పిప్పల్ కోటి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహం ధ్వంసం

- నిందితుని గుర్తించి అదుపులోకి తీసుకున్న భీమ్పూర్ పోలీసులు
- ప్రజలు పుకార్లను నమ్మవద్దు
- భీంపూర్ మండలం, పిప్పల్ కోటి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహం ధ్వంసం చేసి న మతిస్థిమితం లేని వ్యక్తి
- జైనథ్ సిఐ జి శ్రావణ్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి):** భీంపూర్ మండలం పిప్పల్ కోటి గ్రామంలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ని విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వం సం చేశారు. ఈ ఘటన గ్రా మంలో దహనం లా వ్యాపించ డంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. ఈ విష యం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఎట్టకేలకు నిందితున్ని పట్టు కోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకు న్నారు. విగ్రహం ను ధ్వంసం చేసిన వ్యక్తి మతి స్థిమితం లే ని వ్యక్తి గా పోలీసులు గుర్తిం చారు. మంగళ వారం ఉద యం 10:30 గంటలకు భీం పూర్ మండలం పిప్పలకోటి గ్రామంలోని పెద్దమ్మ దేవాల యంలో ఉన్న విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కింద పడే సి రెండు చేతులను విరగ గొ ట్టినట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు స్వీకరించి న భీంపూర్ పోలీసులు ఎస్సై విక్రం వెంటనే సంఘటనా స్థ లానికి చేరుకొని దర్యాప్తు చేప ట్టారు.స్థానికుల వాంగ్మూలాల ఆధారంగా విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని గుర్తించారు. వి గ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి పిట్ల చిరంజీవి s/o అశోక్ అ ని గుర్తించారు. ఇతను గత 5 సంవత్సరాలుగా మతి స్థిమి తం లేక వైద్య చికిత్స పొందు తున్నట్లు విచారణలో వెల్ల డైంది. శనివారం రోజు పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహాన్ని ధ్వంసం చేసి బయటకు వ స్తుండగా కొంతమంది వ్యక్తు లు చూసినట్లు తెలిసింది.ప్ర స్తుతం నిందితుడిని అదుపు లోకి తీసుకుని తదుపరి చట్ట పరమైన చర్యలు చేపడు తు న్నట్లు తెలిపారు. ప్రజలు సం యమనం పాటించాలని, పు కార్లని నమ్మవద్దని తెలిపారు. ఎలాంటి సందేహాలను జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో భీంపూర్ ఎస్ఐ విక్రమ్ పాల్గొన్నారు.



# కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో అగ్నిప్రమాదం

**బాధితులకు అండగా నిలిచిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల, 3 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం రెండు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీసింది. ఈ ప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమై, బాధితులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఘటనపై సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే స్పందించారు. స్థానిక ఎస్సైతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్న ఆయన, బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందేలా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదంతో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి త్వరితగతిన పునరావాసం, ఆర్థిక సహాయం అందించాలని ఆయన అధికారులను కోరారు.

# బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఈసీ సమావేశం

**మంచిర్యాల జిల్లా సమస్యలపై చర్చ**



**మంచిర్యాల , 3, మార్చి ( ప్రజా జ్యోతి):** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఈసీ సమావేశానికి హాజరైన నాయకులు, మంచిర్యాల జిల్లా సమస్యలు మరియు జిల్లా కమిటీ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సెక్టార్ చీఫ్ కోఆర్డినేటర్ అత్తర్ సింగ్ రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రము శేఖర్, స్టేట్ కోఆర్డినేటర్ బోయిని చంద్రశేఖర్ ముదిరాజులను కలిసి మంచిర్యాల జిల్లా సమస్యలను వివరించారు. అలాగే జిల్లా కమిటీ నిర్మాణం, కార్యాచరణపై కీలక సూచనలు అందించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ జోన్ ఇంచార్జి కాదాసి రవీందర్, జిల్లా ఇంచార్జి దాగం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు బోయిని సంతోష్ కుమార్, బెల్లంపల్లి నియోజకవర్గం నాయకులు గోమాస బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రజాసమస్యలపై ఉద్యమ కార్యాచరణను మరింత ఉత్సాహంగా కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించారు.

కేరింతల మధ్య హోలీ పండుగ

# అట్టహాసంగా గుండు లేపుడు కార్యక్రమం

లోకేశ్వరం మార్చి 3( ప్రజా జ్యోతి) యువకులు కేరింతల మధ్య హోలీ పండుగ అత్యంత వైభవంగా జరుపుకున్నారు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా పెద్దలనాటి సాంప్రదాయాన్ని మర్చిపోకుండా 100 కేజీల గుండునుమండలం లోని అబ్దుల్లాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ గుండు లేపడు కార్యక్రమంలో మేకల భూపతి సుంకరి ఆశన్న అలా ఒక గా గుండు లేపడంతో వారికి సర్పంచ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో వారికి కుడుకల పేర్లు బహుమతిగా మెడలో వేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# టప్పా ఖానా (పోస్ట్ ఆఫీస్)లలో విన్నుతా సేవలు

**భద్రాద్రి సీతారామచంద్ర కల్యాణ తలంబ్రాలు స్పీడు పోస్టుతో లభ్యం**

**తపాలా సబ్ డివిజన్ అధికారి సందీప్ వెల్లడి**




**ఖానాపూర్ మార్చ్ 3( ప్రజా జ్యోతి ):** టప్పు ఖానా (పోస్ట్ ఆఫీస్) లో వినూత్న సేవలు అందిస్తున్నట్లు నిర్మల్ జిల్లా తపాలా శాఖ సబ్ డివిజనల్ అధికారి సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు కలియుగ ఆరాధ్య దైవం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ శ్రీ భద్రాద్రి సీతా రామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలు ను తపాలా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లోని శ్రీసీతారామ భక్తులకు ఇంటి దగ్గరకే స్పీడ్ పోస్ట్ ద్వారా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ నెల 27న భద్రాద్రి లో నిర్వహించే శ్రీ రామ నవమి మహోత్సవం సందర్భంగా భద్రాద్రిలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణోత్సవంలోని పవిత్ర తలంబ్రాలు ప్రసాదాన్ని రాష్ట్రంలోని అన్ని తపాలా కార్యాలయం ద్వారా భక్తుల ఇంటిలోకే నేరుగా పంపిణీ చేసే ప్రత్యేక సేవలను తపాలా శాఖ అందిస్తోంది ఆయన పేర్కొన్నారు. భక్తుల కోరిక మేరకు భద్రాద్రి శ్రీ సీతారామ కళ్యాణానికి వెళ్ళ లేకుండానే పవిత్ర తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ సహకారంతో తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది అని ఆయన ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తులకు అంత్రాలయ అర్చన, భద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలు లో ఒక ముత్యం, కుంకుమ, మిశ్రీ కాజు గింజలు కలిగి వున్న రూ. 450 లకు , ముత్యాల తలంబ్రాలు ఒక ముత్యం కలిగి ఉన్న రూ. 151 చెల్లించాలని అన్నారు.భక్తులు అవసరమైన రుసుము చెల్లించి ఏ పోస్టాఫీసులోనైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు శ్రీ సీతా రామచంద్ర కళ్యాణోత్సవం అనంతరం తలంబ్రాలు స్పీడ్ పోస్టు ద్వారా భక్తులకు పంపిణీ చేయబడతాయి సబ్ డివిజనల్ పోస్ట్ ఆఫీసర్ సందీప్ తెలియజేశారు ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## దొంగతనం కేసులో నిందితునికి 7 సంవత్సరాల శిక్ష,జీవిత ఖైదు,2వెల 500 జరిమానా విధించిన జిల్లా జడ్జి శ్రీమతి శ్రీవాణి

**ఖానాపూర్ మార్చ్ 3 (ప్రజా జ్యోతి ):** 2024 సంవత్సరంలో నిర్మల్ పట్టణం లోని బంగల్ పేట్ కి చెందిన రాపాని శ్రీను, నిజామాబాద్ కి చెందిన వేముల సుజాత అనే ఇద్దరు వ్యక్తులు,పట్టణం లోని బస్టాండ్ సమీపంలో ఒక వ్యక్తి మెడ లో నుండి 6 గ్రాముల బంగారు గొలుసు, మొబైల్ ఫోన్ ను దొంగిలించడం జరిగింది.దీంతో బాధిత వ్యక్తి నిర్మల్ పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన మేరకు మంగళవారం నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణినిందితుడికి 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు,2వెల 500 రూపాయల జరిమానా విధించారు. లినేరస్థులకు శిక్ష తప్పదు డా.జి.జానకి షర్మిల సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తెలిపారు. నిర్మల్ పోలీసులు, ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్ రావు, విచారణ అధికారులు ఎం. ప్రవీణ్ కుమార్ (ఇన్స్పెక్టర్), డి.రమేష్ (ఎస్ఐ), కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఎస్ఐ దల్లు సింగ్, అనిల్ కుమార్ పీసీ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం – డి ఎం హెచ్ ఓ

**నేరడిగొండ మర్చి 03( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలో తేదీ 06/03/2026 రోజున ఆరోగ్యశాఖ డిఎంహెచ్ ఓ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదిలాబాద్ రిమ్స్ వైద్య నిపుణులచే మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. కాబట్టి మండలంలోని పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇందులో ముఖ్యంగా ప్రసూతి మరియు స్త్రీ ఆరోగ్య నిపుణులు, పిల్లల వైద్యనిపుణులు, నేత్ర వైద్య నిపుణులు,కీళ్ల మరియు ఎముకల వైద్య నిపుణులు, జనరల్ మెడిసన్ డాక్టర్లచే చికిత్సలు అందజేయబడతాయి. కాబట్టి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పై సమస్యలతో బాధపడుతున్న రోగులు ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఇట్టి వైద్య శిబిరంలో మందులు పూర్తిగా ఉచితంగా ఇవ్వబడతాయని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డి ఎం హెచ్ ఓ రాథోడ్ నరేందర్ తెలిపారు.






## ఆవు ఆకలి తీర్చిన శ్రీనివాస్

**బోథ్, మార్చ్ 3 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి చెందిన కస్తూరి శ్రీనివాస్ అనే వ్యక్తి ఓ ఆవు ఆకలితో అలమటిస్తూ తన కిరాణా షాపు వద్దకు రావడంతో ఆ ఆవు ఆకలి తీర్చి తన మానవత్వాన్ని చాటుకున్నా రు. అటుగా వెళుతున్న ప్రజా జ్యోతి ఆ దృశ్యాన్ని తన కెమెరాలో బంధించారు. ఈ సందర్భంగా శ్రీనివాసును ప్రజా జ్యోతి పలకరించగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తన కిరాణా షాపు వద్దకు గోమాత వస్తుందని తెలిపారు. అలాగే ఆవుకు పలు రకాల ఆహార గింజలను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ముఖ్యంగా తమ కుటుంబం గోమాతను లక్ష్మీదేవిగా భావించి ఎల్లప్పుడూ పూజిస్తామని తెలిపారు. అంతేకాకుండా తన భార్య శ్రీకృష్ణని భక్తురాలని ఆవులంటే తమకు ప్రాణమని వాటి పట్ల తమ భక్తిని ఏదో ఒక రూపంగా చాటుకుంటున్నట్లుగా తెలిపారు. ఆవు అమ్మ తర్వాత అమ్మ అని అటువంటి గోమాతను పూజించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లుగా చెప్పారు.

## హోలీ సంబరంలో పాల్గొన్న బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ - ఆడే గజేందర్

**నేరడిగొండ మర్చి 03( ప్రజాజ్యోతి ):**నేడు నేరడిగొండ మండలంలోని తన స్వంత గ్రామం బొందిడిలో హోలీ పండుగ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ హోలీ పండగ అనేది రంగుల పండగ అని సాటివారితో ఆనందాన్ని పంచుకొని అందరు సుఖసంతోషాలతో ఉండాలని వసంతకాలంలో వచ్చే ఈ పండగ భారతదేశంలోనే కాకుండా నేపాల్,బంగ్లాదేశ్,ప్రహస భారతీయులు కూడా జరుపుకుంటారని హోలీ ఉత్సవ రోజున ప్రజలు రంగులు పోసుకొని ఒకరిపై ఒకరు ప్రేమ అనురాగాలతో ఉండాలని ఈ హోలీ పండుగ చెడుపై మంచి సాధించి విజయానికి చిన్నంగా హోలీ వేడుకలు జరుపుకుంటారని అన్నారు. ఇందులో అదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం పోతారెడ్డి, సద్దాం, బొందడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసు లోఇద్దరు నిందితులు (తండ్రీ కొడుకు లు) అరెస్ట్

- పట్టణంలో శనివారం కత్తితో దాడి చేసిన నిందితుడు
- దాడికి వినియోగించిన కత్తి రెండు సెల్ ఫోన్లు, స్వాధీనం
- రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆర్థిక లావాదేవీల మనస్పర్థల కారణంగా హత్యా ప్రయత్నం
- బాధితుని ఫిర్యాదుతో ఆదిలా బాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరా జు

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి):** ఎ1) ఉమర్ ఖలీల్ ఏఖలీల్ రంజాని (51) o/శ్రీ ఉమర్ రం జాన్, రియల్ ఎస్టేట్ వ్యాపా రి, బొక్కల గూడ, ఆదిలాబా ద్. ఎ2) వసీం కోకర్ ఏ ఎండి వసీం కోకర్ o/శ్రీ ఉమర్ ఖలీ ల్, రియల్ ఎస్టేట్ వ్యాపారి, బొక్కలగూడ ఆదిలాబాద్ లు సోమవారం ఆదిలాబాద్ ప ట్టణంలో జరిగి న కత్తితో దాడి కేసులో ఈ ఇద్దరు నిందితుల ను అరెస్టు చేసినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు తెలి పారు. బాధితుడు ప్రకాష్ జై స్వాల్ ఏ బాలు జైస్వాల్ (46) o/శ్రీ పవన్ కుమార్ జై స్వాల్ ఆదిలాబాద్ పట్టణం విద్యానగర్ కు చెందిన రియ ల్ ఎస్టేట్ వ్యాపారి, గతంలో కొన్ని సంవత్సరాల కిందట ఉ మర్ ఖలీల్, ఇతను కలిసి కొ న్ని స్థలాలను కొనుగోలు చేసినట్లు, ఎక్కువకాలం లాభాలు రాణి సందర్భంలో తిరిగి తన డబ్బులను తీసుకొవడం జరి గిందని బాధితుడు తెలిపారు. ఇప్పుడు ఆ భూములకు ఎ క్కువ ధరలు రావడంతో తన కు అందులో భాగస్వామ్యం ఉందని, బాధితుని తో మన స్పర్థలు ఉన్న కారణంగా సో మవారం సాయంత్రం 6 గంట ల సమయంలో విద్యానగర్ ప్రాంతంలో అతనిపై కొడుకు ప్రోత్సాహం తో తండ్రి కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం చేయడం జరిగిందని, వారిద్ద రిని మంగళ వారం టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపా రు. వీరిద్దరి వద్దనుండి దాడికి పాల్పడిన కత్తిని స్వాధీనం చే సుకోవడం జరిగిందని అదేవి ధంగా వీరి రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిం దని తెలిపారు. వారిద్దరిని రి మాండ్ కై న్యాయస్థానానికి పంపడం జరిగిందని తెలిపా రు. ప్రజలు ఎలాంటి సమస్య లకైనా పోలీసు యంత్రాంగా న్ని సంప్రదించ వచ్చని తెలిపా రు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం



జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి


**నిర్మల్ జిల్లా ప్రతినిధి మార్చి 3 (ప్రజా జ్యోతి )** ఈ నెల (మార్చి) 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రణాళిక శాఖ నోడల్ విభాగంగా వ్యవహరించే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఐదు దశల్లో నిర్వహించనున్నాట్లు తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న గ్రామ సభలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించాలని, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలతో ఈ కార్యక్రమం ముగియనున్నట్లు వివరించారు. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించి, అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, రోడ్డు భద్రత (అరైవ్-అలైవ్), సంక్షేమం, పిల్లల భద్రత & డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం, విద్య, క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి 10 ప్రత్యేక అంశాలపై శాఖల వారీగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను ప్రభుత్వం వినియోగించనుందనీ, క్షేత్రస్థాయిలో పనులు పారదర్శ కంగా, వేగంగా జరిగేలా చూడటమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తొపాటు వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఆదిలాబాదులో అంబరాన్నంటిన హోలీ సంబరాలు





**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ పట్టణంలో మంగళవారం పిల్లలు, పెద్దలు, పిల్లలు పురుషులు తేడా లేకుండా సంబరాలతో హోలీ పండుగను జరుపుకున్నారు. పిల్లలు రంగులతో ఒకరి మీద ఒకరు పూసుకుంటూ, పిచికారులతో నీళ్లు పోసుకుంటూ, చిన్న డీజే చెప్పుల మధ్య నృత్యాలతో, కేరింతలతో, ఆనందంగా హోలీ పండుగను జరుపుకున్నారు. పిల్లల ఆనందం ఆకాశమే హద్దుగా మారింది. పిల్లలు వివిధ వేషధారణలతో, హోలీ పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ జరుపుకోవడం మన భారతీయ సంస్కృతి పై అవగాహన పెరుగుతుందని, కులమత బేధాలు లేకుండా అందరూ జరుపుకుంటారని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు గా హోలీ జరుపుకుంటారు.



## ఆర్టీసీ కండక్టర్ అంత్యక్రియల కు ఆర్థిక సాయం

**ఉట్నూర్, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** అనారోగ్యంతో మృతి చెందిన ఆర్టీసీ కండక్టర్ అంత్యక్రియలకు ఆసంస్థ తరఫున ఆర్థిక సహాయం అందించారు. ఉట్నూర్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వేముల ఊషన్న అనారోగ్యం తో హైదరాబాదులోని ఆర్టీసీ ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందారు. ఐతే మృతి చెందిన కండక్టర్ ఊషన్న అంత్యక్రియల కోసం సంస్థ తరఫున దహన సంస్కారాలు నిమిత్తం రూ. 30 వేల నగదు ను ఉట్నూర్ ఆర్టీసీ డిపో క్యా షియర్ చంద్రశేఖర్ మృతుని స్వగ్రామం ఇంద్రవెల్లి మండలం కేస్లాగూడ గ్రామానికి చేరు కొనికుటుంబ సభ్యులకు అం దజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఆర్టీసీ తరఫున కండక్టర్ కుటుంబానికి అందవలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన వా రికి తెలిపారు.

## ఝరి పునగూడ ఆశ్రమ పాఠశాలలో హోలీ వేడుకలు



**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి ):** తలమడుగు మండలం ఝరి -పూన గూడ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి మాట్లాడుతూ విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారికి మన సంస్కృతిపై అవగాహన పెరుగుతుందని పాఠశాలలో హోలీపండుగ నిర్వహణకు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోలీ జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని తెలియపరచింది. వీలైనంత వరకు సహజ సిద్ధమైన రంగులతో పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పిడి, సాంబన్న పోతన్న, ధరమ్ సింగ్,ప్రభాకర్ కమలాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల తో కలిసి హోలీ సం బురాల్లో పాల్గొన్న చైర్మన్

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 3, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మ న్ బండారి అనూష సతీష్ దం పతులు హోళీ పండుగ సంద ర్భంగా వినూత్నంగా మున్సిప ల్ కార్మికులతో హోలీ సంబు రాలు నిర్వహించారు. మున్సి పల్ మహిళా కార్మికులకు ము న్సిపల్ చైర్మన్ స్వయంగా రం గులు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోళీ పం డుగ అంటేనే రంగుల పండుగ అని, ఆదిలాబాద్ మున్సిపా లిటీ పరిధిలో శుభ్రత కార్మికు ల వల్లే సాధ్యపడుతుందని, ఈ హోళీ పండగ దృష్ట్యా కార్మి కులతో కలిసి హోళీ పండుగ చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు.



# చంద్రగ్రహణం ..గోదావరి స్నానం



ఆలయాల మూసివేత ..నేడు సంప్రోక్షణ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 3 ,( ప్రజాజ్యోతి ):** సంపూర్ణ చంద్రగ్రహణంతో మంగళవారం జిల్లాలోని పలు ఆలయాలు ఉదయమే మూసివేశారు .బుధవారం ఉదయం ప్రోక్షణ తిరమంజనం అనంతరం భక్తులు యథావిధిగా దర్శనం చేసుకోవచ్చు .భక్తులు చంద్రగ్రహణం పుణ్యఫలం గ్రహదోష నివారణ కోసం గోదావరిలో పుణ్య స్నానం ఆచరించారు. సోన్ ,మదాపూర్ గోదావరి నదిలో పెద్ద ఎత్తున భక్తులు ప్రదోష కాలంలో చంద్రగ్రహణ ముగింపు స్నానాలు ఆచరించారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళి క'కు శ్రీకారం





**6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల వరకు ప్రజాపాలన ప్ర గతి ప్రణాళిక అమలు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి):** ఈ నెల (మార్చి) 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన-ప్రగతి ప్ర ణాళికను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుము ల రేవంత్ రెడ్డి అన్నారు. మం గళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించి దిశా నిర్దే శం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రణాళిక శాఖ నోడల్ విభాగంగా వ్యవహరిం చే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఐదు దశల్లో నిర్వహించ ను న్నట్లు తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న గ్రామ సభలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమా లు, మే 2న నియోజకవర్గ స్థా యి, మే 22న జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించా లని, జూన్ 2న రాష్ట్ర ఆవి ర్భావ వేడుకలతో ఈ కార్యక్ర మం ముగియనున్నట్లు వివ రించారు.. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక స మావేశాలు నిర్వహించి, అ భివృద్ధి పనులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేయా లని ముఖ్యమంత్రి ఆదేశించా రు. ప్రభుత్వం ఈ కార్యక్రమం లో పరిసరాల పరిశుభ్రత, పెం డింగ్ ఫైళ్ల క్లియరెన్స్,ఆరోగ్యం, రోడ్డు భద్రత (అరైవ్-అలైవ్), సంక్షేమం, పిల్లల భద్రత & డ్ర గ్స్ నిర్మూలన, రైతు సంక్షే మం, విద్య, క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరి రక్షణ వంటి 10 ప్రత్యేక అం శాలపై శాఖల వారీగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమ పురోగతిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను ప్రభుత్వం వినియోగించనుందనీ, క్షేత్ర స్థాయిలో పనులు పారదర్శ కంగా, వేగంగా జరిగేలా చూ డటమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ముఖ్యమంత్రి స్ప ష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా తో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.






# అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

**ఇచ్చోడ, మార్చి 3,( ప్రజా జ్యోతి):** సిరిచెల్మ టైగర్ జోన్ పరిధి లోని గుండాల గ్రామంలో ఓ ఇంటిలో అక్రమంగా ఉంచిన విలువైన టేకు కలపను దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు టైగర్ జోన్ అటవీ అధికారు లు తెలిపారు. గుండాల గ్రా మంలో పెద్ద ఎత్తున అక్రమం గా కలప నిల్వలు ఉన్నాయని వచ్చిన సమాచారం మేరకు ఎఫ్ డీ ఓ , ఊట్నూర్ ఎఫ్ డీ పిటి ల ఆదేశాల మేరకు ఎఫ్ ఆర్ ఓ సిబ్బంది తో కలిసి దా డులు నిర్వహించి నిల్వ చేసిన టేకు కలపను స్వాధీన ప రుచుకున్నట్లు వారు పేర్కొన్నా రు. 13 టేకు దొంగలను స్వా ధీనం చేసుకున్నామని వాటి విలువ దాదాపు 72,758 రూ పాయలు ఉంటుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## సిరికొండలో ప్రపంచ అటవీ జంతువుల దినోత్సవం





**సిరికొండ, మార్చి 3,( ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు మంగళవారం ప్ర పంచ అటవీ జంతువుల దినో త్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా సిరి చెల్మ కవ్వాల్ టైగర్ జోన్ రేంజ్ పరిధిలోని సిరికొండలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది క లిసి ఫ్లెక్సీలు ప్లే కార్డులు పట్టు కొని ప్రదర్శన నిర్వహించారు. జంతువులను రక్షిద్దాం, అడ వులను కాపాడదాం అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.

# మూఢనమ్మకాలను నమ్మవ ద్దు





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి):** గ్రహణం సందర్భంగా కొన్ని వదంతులు వ్యాపించడానికి జన విజ్ఞాన వేదిక తీవ్రంగా ఖండించింది. గ్రహణం సంద ర్భంగా శాస్త్రీయ పద్ధతిలో జ రిగే గ్రహణానికి కొన్ని మూడ నమ్మకాలు జోడిచడం భావ్యం కాదని పేర్కొన్నారు.మంగళ వారం చంద్ర గ్రహణం సంద ర్భంగా జన విజ్ఞాన వేదిక ఆ దిలాబాద్ తరుపున గ్రహణ సమయంలో గ్రహణాన్ని వీక్షి స్తూ, అల్పాహారం తినడం, వా టర్ తాగటం అనే కార్యక్ర మా న్ని ఎన్ టి ఆర్ చౌరస్తా లో చే పట్టారు. దీని ఉద్దేశం గ్రహణా ల పట్ల ప్రజలలో ఉన్న అపో హాలు , మూఢ విశ్వాసాలు తొలిగించే ప్రయత్నం మా వం తుగా చేయడమే నని అన్నా రు. మనిషి రాకెట్ లలో దూ సుక పోయి అంతరిక్షం , గ్రహాం తర ప్రయాణం చేస్తూ, పరిశో ధనలు చేయుచున్న ఈ ఆధు నిక కాలంలో కూడా , ఒక వై పు సైన్స్ చదువుతూ కూడా నిత్యజీవితంలో మాత్రం అశా స్త్రీ యంగా వ్యవహరిస్తు న్నా డని అన్నారు. చదువుకున్న చదువును పుస్తకాలకు , పరీ క్షలకు పరిమితం చేసి జీవితా లకు సైన్స్ ను అన్వ యించు కోవటం లేదని పేర్కొన్నారు. అత్యధిక విద్యావంతులు కూ డా అలాగే వ్యవహరించటం బాధాకరం అని అన్నారు. గ్రహణాలకు కారణాలు స్పష్టం గా తెలిసి కూడా సంకుచితం గా ఆలోచించటం జరుగుతు న్నదని పేర్కొన్నారు. చంద్ర గ్రహణాన్ని మామూలు కళ్ళ తో కూడా వీక్షించవచ్చు అని ప్రకృతి నియమాల ప్రకారం జ రిగే అద్భుతమైన దృశ్యాలను కూడా భయాలతో చూడటం లేదు అని అన్నారు. కొసమె రుపు ఏమిటంటే, కొన్నిటికి గ్రహణ ప్రభావం ఉంటుంది అనటం , కొన్నిటికి ఉండదు అనటం ..ఇంటిలో ఉన్న నీ ళ్ళు పనికి రావు గాని , మత్తు మందు సీసాలు, ఆరోగ్య సం బంధమైన మందులు, కూల్ డ్రింక్స్ పనికి వస్తాయి. సంవ త్సం నిల్వ ఉంచే ఊరగాయ లు పనికి వస్తాయి గానీ , ఆ రోజు వండుకున్న పదార్థాలు పనికి రావు. ఇలా అవసరార్థం వింతగా గ్రహణ ప్రభావాన్ని అంచనా కట్టటం హాస్యాస్ప దం అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి నూతల రవీందర్ జిల్లా అధ్యక్షులు దండ నాయక ఉమాకాంత్ జిల్లా గౌరవ అధ్యక్షులు వీర న్న, ఉదారి నారాయణ జిల్లా నాయకులు శ్రీధర్ బాబు, బేదోడ్కర్ సంతోష్ కుమార్, గంగన్న, మెస్రం రాజు, లింగారె డ్డి, కంటే నర్సయ్య, ప్రేమ్ కు మార్, గంగయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.